ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము

సంక్షిప్తి

అఖిల భారత సేవల భవిష్యనిధి – శ్రీ బి. శ్రీధర్, ఐ.ఎ.యస్ (1998) ప్రభుత్వ కార్యదర్శి, పసుసంవర్ధక, పాడిపరిశ్రమాభివృద్ధి మరియు మత్స్య శాఖ వారికి, వారి భవిష్యనిధి ఖాతా సంఖ్య: ఐఎయస్/737 నుండి రూ. 26,00,000/- మొత్తమును ప్రభుత్వము వారు కేటాయించిన నివాస స్థలమును కొనుగోలు నిమిత్తము – చివరి ఉపసంహరణలో భాగంగా - మంజూరు- ఉత్తర్వులు - జారీ.

సాధారణ పరిపాలన (ఎస్.సి-ఇ) శాఖ

జి.ఒ.ఆర్ టి. సంఖ్య:398 తేది:21-02-2019.

శ్రీ బి. శ్రీధర్, ఐ.ఎ.యస్ (1998) ప్రభుత్వ కార్యదర్శి, పసుసంవర్ధక, పాడిపరిశ్రమాభివృద్ధి మరియు మత్స్య శాఖ యొద్దనుండి వచ్చిన లేఖ తేది: లేదు

ఉత్తర్వు:

ప్రభుత్వము, శ్రీ బి. శ్రీధర్, ఐ.ఎ.యస్ (1998) ప్రభుత్వ కార్యదర్శి, పసుసంవర్ధక, పాడిపరిశ్రమాభివృద్ధి మరియు మత్స్య శాఖ, సచివాలయం వారికి, వారి భవిష్యనిధి ఖాతా సంఖ్య ఐఎయస్/737 నుండి చివరి ఉపసంహరణలో భాగంగా (Part Final withdrawal), రూ. 26,00,000/- (అక్షరాల ఇరవై ఆరు లక్షల రూపాయలు మాత్రమే) మొత్తమును ప్రభుత్వము (CRDA) కేటాయించిన నివాస స్థలమును కొనుగోలు మరియు రిజిస్ట్రేషన్ ఖర్చుల నిమిత్తము అఖిల భారత సేవల (భవిష్యనిధి) నియమావళి 1955 నందలి నియమము 13 (1) (ఎ) మరియు (బి) ననుసరించి మంజూరుచేయుటమైనది.

2. ప్రభ్యుత్వ సహాయ కార్యదర్శి మరియు డ్రాయింగ్ మరియు పంపిణి అధికారి, పసుసంవర్ధక, పాడిపరిశ్రమాభివృద్ధి మరియు మత్స్య శాఖ, సచివాలయం, ఆంధ్ర ప్రదేశ్ వారు పై పేరా నందు మంజూరు చేసిన మొత్తమును డ్రా చేసి, శ్రీ బి. శ్రీధర్, ఐ.ఎ.యస్ వారి బ్యాంక్ ఖాతాకు జమచేయ వలసినదిగా కోరడంమైనది.

3. శ్రీ బి. శ్రీధర్, ఐ.ఎ.యస్ పసుసంవర్ధక, పాడిపరిశ్రమాభివృద్ధి మరియు మత్స్య శాఖ, సచివాలయం, ఆంధ్ర ప్రదేశ్ వారు, వారికి ఏ అవసరం నిమిత్తము పై మొత్తమును మంజూరుచేసినదో సదరు మొత్తన్ని ఆ అవసరార్ధమే ఉపయోగించినట్లుగా డ్రా చేసిన ఆరు మాసములలోపు ఒక ధృవీకరణ పత్రమును సమర్పించ వలసినదిగా తెలియపరడమైనది.

4. అమలులో నున్న నియమాలు, ఉత్తర్వులమేరకు ఈ మంజూరుకు ఆర్థిక శాఖ సమ్మతి అవసరం లేదని ధృవీకరించడమైనది.

(ఆంధ్ర ప్రదేశ్ గవర్నర్ ఉత్తర్వుల మేరకు వారి పేరు పై జారిచేయడమైనది)

శ్రీకాంత్ నాగులాపల్లి

ప్రభుత్వ కార్యదర్శి (రాజకీయ)

ఈ క్రింది వారికి:

శ్రీ బి. శ్రీధర్, ఐ.ఎ.యస్

ప్రభుత్వ కార్యదర్శి,

పసుసంవర్ధక, పాడిపరిశ్రమాభివృద్ధి మరియు మత్స్య శాఖ,

ఆంధ్ర ప్రదేశ్ సచివాలయము, వెలగపూడి

ప్రభ్యుత్వ సహాయ కార్యదర్శి మరియు డ్రాయింగ్ మరియు పంపిణి అధికారి,

పసుసంవర్ధక, పాడిపరిశ్రమాభివృద్ధి మరియు మత్స్య శాఖ, సచివాలయం, వెలగపూడి

చెల్లింపులు మరియు ఖాతల అధికారి, విజయవాడ

ఉప చెల్లింపులు మరియు ఖాతల అధికారి, ఆంధ్ర ప్రదేశ్ సచివాలం, వెలగపూడి.

ప్రిన్సిపాల్ అకౌంటెంట్ జనరల్ (ఎ & ఇ), సైఫాబాద్, హైదరాబాద్ - 500 004

//ఉత్తర్వులమేరకు జారిచేయదమైనది//

విభాగాధికారి (ఎస్.సి –ఇ)